www.vijayamdaily.com

# విజయం

పేజీలు : 08

తెలుగు దినపత్రిక ←→ అక్షర సమరానికి నాంది

సోమవారం/జూన్ 05 / 2023




2nd Aniversary Congratulations



# ప్రజల భద్రతే ప్రభుత్వ లక్ష్యం

- కేసీఆర్ చేపట్టిన అనేక సంస్కరణ వల్లే శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయి
- నేడు దేశంలోనే తెలంగాణ అత్యంత భద్రత గల రాష్ట్రం
- ఖమ్మంను కమిషనరేట్ గా చేరుకోవడం వల్ల జిల్లాలో పౌరుల భద్రత మరింత పెరిగింది
- తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో సురక్ష దినోత్సవం సందర్భంగా ర్యాలీలో మాట్లాడిన మంత్రి పువ్వాడ

➤ వివరాలు 02లో..

ఖమ్మం జూన్ 04(విజయం న్యూస్): రాష్ట్రంలో శాంతి భద్రతల పర్యవేక్షణకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నదని, ప్రజల భద్రతే ప్రధాన కర్తవ్యం గా పోలీస్ వ్యవస్థ నిర్విరామంగా పని చేస్తున్నదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ, జిల్లా పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్ అధ్వర్యంలో చేపట్టిన సురక్ష దినోత్సవం కార్యక్రమాల్లో భాగంగా ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్ అర్ అండ్ బి జి ఎన్ అర్ కాలేజ్ గ్రౌండ్స్ నుండి చేపట్టిన పోలీసుల వాహనల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపి లు నామా నాగేశ్వర రావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు జెండా ఊపి ప్రారంభించారు. ఎస్అర్అండ్ బిజిఎన్అర్ కాలేజ్ గ్రౌండ్ నుండి ప్రారంభమై ఇల్లందు సర్కిల్, ఐటి హబ్, జిల్లా కోర్టు, ఇందిరా నగర్ సర్కిల్, మీదగా చెన్నై షాపింగ్ మాల్, జెడ్పీ సెంటర్, జమ్మి బండ, తుమ్మల గడ్డ, చర్చ్ కాంపౌండ్, శ్రీనివాస్ నగర్, ప్రకాష్ నగర్ పోలీస్ కమాండ్ కంట్రోల్, బోస్ బొమ్మ సెంటర్, గ్రైన్ మార్కెట్, హర్కర బావి సర్కిల్, గణేష్ గంజ్, గాంధీ చౌక్, పి ఎస్ అర్ రోడ్, నయా బజార్, కల్వోడ్డు, జూబ్లీ క్లబ్, మయూరి సెంటర్ మీదగా పాత బస్ స్టాండ్ వరకు భారీ పోలీస్ వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.



పెరుగుతున్న జనాభా, నేరాలు, సైబర్ క్రైమ్ వంటి సాంకేతికతో ముడిపడి ఉన్న నేరాల వంటి సవాళ్ళను ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం సర్వసన్నద్ధమై ఉందన్నారు.

## రాజద్రోహ చట్టాన్ని పూర్తిగా రద్దు చేయాలి

ఒడిషా రైలు దుర్ఘటనపై మోడీ సర్కార్ బాధ్యత తీసుకోవాలి

రైలు ప్రమాదానికి మోడీదే నైతిక బాధ్యత 2లో..

విలేకర్ల సమావేశంలో కేంద్రాన్ని డిమాండ్ చేసిన తమ్మినేని, పోతినేని



ఖమ్మం, 2023 జూన్ 4(విజయంన్యూస్) : రాజద్రోహ చట్టం రూపంలోకి తీసుకు రావాలని, దాన్ని మరిన్ని కోరలు పెట్టి దండనీయం నేరంగా కఠిన శిక్షలు అమలు చేయాలని లా కమీషన్ చేసిన సిఫారసులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తీవ్రంగా వ్యతిరేకించారు. ఆదివారం స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం ఖమ్మం జిల్లా కమిటి సమావేశం పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్



## సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ ఖాయం..

- ప్రభుత్వ పథకాలే బీఆర్ఎస్ కు శ్రీరామరక్ష
- పాలేరులో గులాబీ జెండా ఎగరడం ఖాయం
- సొసైటీలో పోలీస్ శాఖది ప్రధాన గౌరవప్రదమైన రోల్
- ప్రతి సామాన్యుడికి సేవ అందించాల్సిన బాధ్యత పోలీసులదే
- పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి
- సురక్ష దినోత్సవం సందర్భంగా కూసుమంచిలో భారీ ప్రదర్శన
- హాజరైన ఎమ్మెల్యే కందాళ, ఎమ్మెల్సీ తాతామధు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

➤ వివరాలు 03లో..

## పాలేరు కాంగ్రెస్ కంచుకోటే

- కొత్త సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఖాయం
- కాంగ్రెస్ కార్యకర్తలందరు సైనికుళ్లా పనిచేయండి
- ఆత్మీయ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గప్రసాద్
- పాలేరులో కాంగ్రెస్ ను ఓడించుడు ఎవరి తరం కాదు: పోట్ల
- పాలేరులో కాంగ్రెస్ విజయం తథ్యం: రాయల



(తిరుమలాయపాలెం/కూసుమంచి- విజయంన్యూస్)

పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని, ఇప్పటి వరకు 14 సార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 11 సార్లు కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని, 1999 నుంచి వరసగా నాలుగు సార్లు కాంగ్రెస్ విజయం సాధించిందని రాబోయే ఎన్నికల్లో మరోసారి కాంగ్రెస్ విజయం సాధించి కచ్చితంగా హ్యాట్రిక్ సాధిస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు. 3లో..

# ప్రజల భద్రతే ప్రభుత్వ లక్ష్యం..

**మొదటి పేజీ తరువాయి..**

మహిళల భద్రత విషయంలోనూ హెూం శాఖ పటిష్ట కార్యాచరణను అమలు చేస్తున్నదని అందుకు తగు ప్రణాళికలు చేసి విజయవంతంగా అమలు చేస్తున్నదన్నారు. ఖమ్మం జిల్లాలో పోలీస్ పని తీరు అద్భుతంగా ఉందని వారి సేవలను మంత్రి కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వ పటిష్ట నిర్ణయాల వల్ల అరాచక శక్తులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న వారిపై ఉక్కు పాదం మోపడం జరిగిందన్నారు. తెలంగాణా పోలీస్ శాఖ శాంతి భద్రతల నిర్వహణలో అద్భుతంగా పని చేస్తోందని, దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని తెలిపారు. ఖమ్మంను కమిషనరేట్ గా చేసుకుని ప్రజల భద్రతతో పాటు శాంతి భద్రతలో అద్భుతంగా పని చేస్తుందన్నారు. కమిషనరేట్ ఏర్పాటు వల్లే నేరాలు తగ్గుముఖం పట్టాయని పేర్కొన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం అవసరమైన అన్ని రకాల తోడ్పాటు రాష్ట్ర ప్రభుత్వం తరపున అందిస్తామని తెలిపారు. నేడు దేశంలోనే తెలంగాణ అత్యంత భద్రత గల రాష్ట్రమని, రాష్ట్ర రాజధానిలో పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ తెలంగాణకు మరో మణిహారం అని, ప్రపంచ స్థాయి ప్రముఖ అద్భుత కట్టడాల్లో ఇది ఒకటిగా నిలిచిపోతుందన్నారు. రాష్ట్రంలో పోలీస్ శాఖలో అనేక సంస్కరణలు చేపట్టడం వల్లే నేడు రాష్ట్ర భద్రత అద్భుతంగా ఉందన్నారు.



పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరావు మాట్లాడుతూ..

దేశంలో ఏ రాష్ట్రంలో లేని సేవలను మన రాష్ట్రంలో పోలీస్ శాఖ అందిస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో పోలీస్ సేవ అనేది ప్రముఖమైందన్నారు. స్నేహపూర్వక పోలీస్ వ్యవస్థకు చిరునామాగా మన తెలంగాణ పోలీస్ వ్యవస్థ నిలిచిందన్నారు ఖమ్మం ప్రజానీకానికి నిస్వార్ధమైన సేవలను అందించడంలో ఖమ్మం పోలీస్ ముందుందన్నారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహించుకునేలా ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా ప్రణాళిక రూపొందించిదన్నారు ఈ నేపథ్యంలో పోలీస్ వ్యవస్థను బలోపేతం చేసేలా ఆయన ప్రత్యేకంగా శ్రద్ధ వహించారన్నారు. 2014 ముందు పోలీస్ స్టేషన్ కి వెళ్లాలంటే ఇనుప కంచె గుర్తొచ్చే రోజులు మనందరికీ తెలుసు అని అన్నారు. ముఖ్యమంత్రి గారు పోలీస్ శాఖ పై ప్రత్యేకంగా దృష్టి సారించడంతో పోలీస్ స్టేషన్ల రూపురేఖలే మారిపోయాయి అన్నారు. ఖమ్మం పోలీస్ కేరాఫ్ ఫ్రెండ్లీ పోలీస్కు చిరునామాగా నిలిచిందన్నారు. జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ప్రతి ఒక్కరు ఘనంగా నిర్వహించు కోవాలన్నారు. ముఖ్యంగా పోలీసు సురక్ష దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలన్నారు. ఖమ్మం పోలీస్ లా అండ్ ఆర్డర్ను అదుపులో పెట్టిందన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా జాబ్ మేళాను నిర్వహించి ఖమ్మం పోలీస్ సామాజిక సేవా కార్యక్రమంలో భాగస్వామ్యం అయిందన్నారు. ఫ్రెండ్లీ పోలీస్ అంటే ఖమ్మం పోలీస్...ఖమ్మం పోలీస్ అంటే ఫ్రెండ్లీ పోలీస్...అనే తరహాలో ఖమ్మం పోలీస్ శాఖ ప్రజా సేవకై పనిచేస్తుందన్నారు. సంఘ విద్రోహక శక్తులను అణగదొక్కేలా, శాంతి భద్రతలను కాపాడటంలోనూ, ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం పెంపొందించేలా ఖమ్మం పోలీస్ తగు చర్యలు తీసుకుందన్నారు. ముఖ్యంగా యువతను సన్మార్గంలో నడిపించేలా ఖమ్మం పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలు అమోఘం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాత మధుసూదన్ మాట్లాడుతూఖమ్మం పోలీస్ శాఖ ర్యాలీకి ప్రజల్లో వచ్చిన స్పందన చూస్తుంటే పోలీసు వ్యవస్థ ప్రజల్లో ఎంత నమ్మకం పెరిగింది అనేది ఇట్టే అర్థమయిపోతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను ప్రజలందరూ ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, డిప్యూటీ మేయర్ ఫాతిమా, సుడా చైర్మన్ విజయ్ కుమార్, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, శిక్షణ కలెక్టర్లు రాధికా గుప్తా, మయాంక్ సింగ్, డిఎఫ్ఓ సిదర్త విక్రమ్ సింగ్, అదనపు డీసీపీ సుభాష్ చంద్ర బోస్, ఎ సి పిలు రామోజీ రమేష్, గణేష్, సిఐ లుస్వామి, శ్రీధర్, సత్యనారాయణ, అంజలి, శ్రీనివాస్, అశోక్, చిట్టిబాబు, ఎమ్‌టిఓ శ్రీనివాస్, అడ్మిన్ అర్ఐలు రవి, తిరుపతి, సింహాచలం సాంబశివ రావులు సిబ్బంది ఉన్నారు.

# రాజద్రోహ చట్టాన్ని పూర్తిగా రద్దు చేయాలి

**మొదటి పేజీ తరువాయి..**

22వ, లా కమీషన్ సిఫారసు చేసిన సెడిషన్ చట్టాన్ని దండకార్యమైన జాబితాలో లేకుండా చూడాలని, పూర్తిగా యీ చట్టాన్ని రద్దు చేయాలని తమ్మినేని డిమాండ్ చేశారు. ఐ.పి.సి.లోని 124 ఎ సెక్షన్ రద్దు చేస్తూ గత ఏడాది యిచ్చిన ఉత్తర్వులను ఈ సందర్భంగా గుర్తు చేశారు. లా కమీషన్ చేసిన ఈ సిఫార్సులను సుప్రీం కోర్టు వ్యక్తం చేసిన అభిప్రాయాలకు పూర్తిగా భిన్నమైనవని విమర్శించారు. బ్రిటిష్ వలస పాలకులు భారతీయులను అణచివేయడం కోసం, వారి ప్రజాస్వామ్య ఆకాంక్షలను అణగద్రొక్కడం కోసం తెచ్చిన రాజద్రోహ చట్టాన్ని లా కమీషన్ ఏ విధంగా సమర్థిస్తుందని తమ్మినేని నిలదీశారు. భారతదేశం స్వాతంత్ర్యం సంపాదించుకున్న తర్వాత స్వతంత్ర రాజ్యాంగం రూపొందించుకున్న తర్వాత ఏ విధంగా ఈ చట్టాన్ని అమలు చేయడానికి లా కమీషన్ సిఫారసు చేసిందని విమర్శించారు. భారత రాజ్యాంగంలో వున్న 19వ అధికరణ ప్రకారం దేశ ప్రజలకు సంక్రమించిన వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటనా స్వేచ్ఛ హక్కులకు వున్న హామీలను ఈ విధమైన సిఫార్సులు హరించి వేశాయని ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు కూడా ఈ 124 ఎ నిబంధనను తీవ్రంగా వ్యతిరేకించిందని, ఈ నేపథ్యంలో పూర్తిగా రాజద్రోహ చట్టాన్ని రద్దు చేయాలని తమ్మినేని పునరుద్ఘాటించారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.సుదర్శన్‌రావు మాట్లాడుతూ ఒడిషా రాష్ట్రంలోని బాలాసోర్ వద్ద జరిగిన ఘోర రైలు ప్రమాదానికి ప్రధాని మోడీ నైతిక బాధ్యత వహించాలని, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతిని కలగచేసిందన్నారు. ఇటీవల భారత రైల్వేలో కవచ్ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ప్రమాదాలను అరికట్టనున్నాయని ఘనంగా ప్రకటించిన మోడీ యిప్పుడు ఈ ప్రమాదానికి ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసిన కవచ్‌కు సంబంధించిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని రైల్వే స్టేషన్లు, రైల్వేలలో ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ప్రైవేటీకరణ పెరిగితే యిటువంటి ప్రమాదాలు చోటు చేసుకుంటాయని, ప్రైవేటు వ్యక్తులు ఆర్థిక విషయాలతో ముడిపెట్టి ఉద్యోగుల సంఖ్యను క్రమేపీ తగ్గించడంతో పని ఒత్తిడి పెరిగి విశ్రాంతి తగ్గుతుందని, దాంతోపాటు నిరంతరం పర్యవేక్షణ కరువౌతుందని తెలిపారు. దశాబ్ద కాలంలో యింతటి ఘోర ప్రమాదం జరగలేదని అన్నారు. రైల్వే శాఖ నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం వందలమంది ప్రాణాలను బలిగొందన్నారు. వందలమందితో చేయాల్సిన పనిని పదుల సంఖ్యతో చేయించడం వల్లే యిటువంటి ప్రమాదాలు జరుగుతాయని, యిప్పటికైనా రైల్వే ప్రైవేటీకరణను కేంద్రం నిలుపుదల చేయాలని, దీన్ని ఒక హెచ్చరికలా భావించాలని సూచించారు. మృతి చెందిన వారికి కోటి రూపాయలు, గాయపడిన వారికి 20 లక్షలు ఎక్స్‌గ్రేషియా యివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటి సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, భూక్యా వీరభద్రం, బండి రమేష్, చింతలచెర్వు కోటేశ్వరరావు తదితరులతో పాటు పార్టీ జిల్లా కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఐటిడిఏ ఏర్పాటుకై ఉద్యమం

**(ఖమ్మం-విజయం న్యూస్)**

ఉమ్మడి ఖమ్మం జిల్లా విభజన తర్వాత ఖమ్మం జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, ఇప్పటికైనా ఖమ్మం కేంద్రంలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బంజారా భవన్ లో భూక్యా వీరభద్రం అధ్యక్షతన జరిగిన గిరిజన సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాటాడారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల విభజన తర్వాత నూతనంగా ఏర్పాటు అయిన జిల్లాల్లో ఐటీడీఏలను జిల్లాలో ఏర్పాటు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. అన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి నెలకొన్నదని అన్నారు. మైదాన ప్రాంతంలో గిరిజనులు గణనీయంగా ఉన్న అన్ని జిల్లాల్లో ప్రత్యేక ఐటీడీఏలను ఏర్పాటు చేస్తామని ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చి ఇంతవరకు నెరవేర్చలేదని విమర్శించారు. జిల్లాల విభజన జరిగి మూడు సంవత్సరాలు కావస్తున్న ఐటీడీఏ వంటి గిరిజన పరిపాలన సంస్థలను విడదీసి ఆయా జిల్లాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుందని విమర్శించారు. గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను సైతం రాష్ట్ర ప్రభుత్వం కాలరాస్తుందని అన్నారు. గిరిజనులు గణనీయంగా ఉండి, ఐదో షెడ్యూల్ ప్రాంత మండలాలున్న ఖమ్మం జిల్లాలో ఇంతవరకు ఐటిడి ఏర్పాటు చేయకపోవడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం ,విద్యా ,ఉపాధి,రుణాలు వంటి సమస్యలపైను దూర ప్రాంతంలో ఉన్న భద్రాచలం ఐటీడీఏకు వెళ్ళవలసి వస్తుందని అన్నా రు. తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ జిల్లాలో ఏజెన్సీ ప్రాంతంలో 140 తండాలు, గూడాలు ఉండగా మిగిలిన మైదాన ప్రాంతంలో 176 తండాలు ఉన్నాయని, జిల్లాలో మూడు లక్షల మందికి పైగా గిరిజనులు నివసిస్తున్నారని తెలిపారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఖమ్మం జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు చేయకపోవడంతో గిరిజనులకు పరిపాలన పరమైన సమస్యలతో పాటు సంక్షేమ అభివృద్ధి అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికార పార్టీ యంత్రాంగం స్పందించి ఐటిడి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దారవత్ రాంమూర్తి నాయక్, సేవాలాల్ సేన రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్, తెలంగాణ గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ వీరన్న నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు బస్కినాయక్ మాట్లాడుతూ జిల్లా నుంచి గిరిజన విద్యార్థులు నిరుద్యోగుల సమస్యలతో పాటు పోడు భూముల సమస్యలపై భద్రాచలం వెళ్లాలంటే చాలా దూరం ఉండటంతో గిరిజనులు వెళ్లలేని పరిస్థితి నెలకొన్నదని అన్నారు. జిల్లాలో గిరిజన విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నదని, ఆశ్రమ పాఠశాలలు, గిరిజన కాలేజీ హాస్టల్స్‌లో కనీస సదుపాయాలు లేవని వీటిని పర్యవేక్షించే గిరిజన అధికార యంత్రాంగం లేకపోవడంతో తీవ్ర నష్టం జరుగుతున్నదని అన్నారు. గిరిజన తండాలు, గూడాలలో త్రాగునీరు రోడ్లు కరెంటు వంటి మౌలిక సదుపాయాలకు సబ్ ప్లాన్ నిధులు కూడా ఖర్చు చేయలేని దుస్థితి జిల్లాలో నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.గత మూడు సంవత్సరాలుగా ఐటిడిఏ లేకపోవడంతో జిల్లాలో తీవ్ర నష్టం జరిగిందని ,ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి తక్షణం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జరిగిన సంఘం జిల్లా నాయకులు ముఖ్య కృష్ణ నాయక్ మూడు గన్యా నాయక్ గుగులోత్ కుమార్ నాయక్ బాధావత్ శ్రీనివాస్ నాయక్ భూక్యా రమేష్ ,జ్యోతి భూక్యా బాలాజీ, అజ్మీరా కిషన్ నాయక్ గిరిజన ఉద్యోగ సంఘాల నాయకులు బానోతు రాందాస్, భూక్యా శోభన్ బాబు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.



# 11న సిపిఐ ప్రజాగర్జనను జయప్రదం చేయండి




**సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్**

**(ఖమ్మం-విజయం న్యూస్):**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ఈనెల 11న కొత్తగూడెంలో ప్రజాగర్జన బహిరంగ సభ జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. వేలాదిగా తరలి వచ్చి ప్రజాగర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ప్రజాగర్జన పోస్టర్లను ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా పోటు ప్రసాద్ మాట్లాడుతూ నాల్గవ తేదీన జరగాల్సిన ప్రజాగర్జన సభ అనివార్య కారణాల వల్ల రద్దు చేసి 11వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పాలక వర్గాలు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని, ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రజాగర్జన సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మోడీ సర్కార్ తొమ్మిదేళ్ల కాలంలో ఇచ్చిన ఏ హామీన నిలబెట్టుకోలేదన్నారు. మతం పేర రాజకీయాలు చేస్తూ లబ్ది పొందెందుకు ప్రయత్నిస్తుందని పోటు ప్రసాద్ ఆరోపించారు. తెలంగాణలో రైతు రుణమాఫీని వెంటనే అమలు చేయాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### నేడు సిపిఐ ఆందోళన

రెజ్లర్ల పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సోమవారం అంబేద్కర్ సెంటర్లో ఆందోళన నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ రెజ్లర్ల పట్ల అమానుషంగా వ్యవహరించిన, లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటనకు సంబంధించి తక్షణం అతనిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ డిమాండ్ చేస్తుందని ప్రసాద్ తెలిపారు. ఈ ఘటనతో మహిళల పట్ల బిజెపి వైఖరి అవగతమవుతుందన్నారు. యావత్ దేశం రెజ్లర్లకు సానుకూలంగా స్పందించి బ్రిజ్ భూషణ్ పై చర్యలు తీసుకోవాలని కోరిన ప్రభుత్వం స్పందించక పోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. అంబేద్కర్ సెంటర్ వద్ద జరిగే ఆందోళనలో సిపిఐ, ప్రజా సంఘాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

# ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్)

## జాతీయ సమితి సభ్యులుగా ఓరుగంటి శేషగిరి రావు.

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్ ) జాతీయ సమితి సభ్యులుగా ఖమ్మం జిల్లాకు చెందిన ఓరుగంటి శేషగిరిరావు ఎన్నికయ్యారు. ఈనెల ఒకటి నుండి నాలుగో తేదీ వరకు కేరళ రాష్ట్ర రాజధాని త్రివేండ్రమ్ లో జరిగిన 11వ జాతీయ మహాసభలలో తెలంగాణ రాష్ట్రం నుండి ఏడుగురు జాతీయ సమితికి ఎన్నికవగా ఖమ్మం జిల్లా నుండి ఓరుగంటి శేషగిరిరావు ఎన్నికయ్యారు. ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామానికి చెందిన



శేషగిరిరావు ఏలూరులోని సి ఆర్ రెడ్డి లా కాలేజీ నుండి 1999 వ సంవత్సరంలో లా పట్టా పొందరు. 2000 వ సంవత్సరం లో ఖమ్మం బార్ నందు పేరు నమోదు చేయించుకున్నారు.న్యాయవాది గా 23 సంవత్సరాల అనుభవం ఉన్న శేషగిరిరావు 2000 సంవత్సరంలోనే ఐఏఎల్ లోసభ్యత్వం తీసుకొని అంచలంచెలుగా ఎదిగారు. అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్ )లో పని చేసిన అనుభవం ఉన్న, మృదుస్వభావి అయినా అయన గతంలో ఏదులాపురం గ్రామం నుండి సిపిఐ తరుపున ఎంపీటీసీ గా గెలుపొందారు. ఆయన ఎన్నిక పట్ల సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, ఐఏఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహమ్మద్ మౌలానా, దండి సురేష్ లతో పాటు తెలంగాణా బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్ధన్ ఆయనకు అభినందనలు తెలియజేశారు. న్యాయవాద సమస్యల పరిష్కారం పై కృషి చేస్తామని ఐ ఏ ఎల్ జాతీయ సమితి సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా ఆయన అన్నారు.

# కామేపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

**తల్లాడ జూన్ 4 (విజయం న్యూస్)**



కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన 200 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. తామంతా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో పొంగులేటి శ్రీనన్న బాటలో నడుస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాజీనామా చేసిన వారిలో ముఖ్యులు మాట్లాడుతూ ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, ఒంటెద్దు పోకడలతో విసిగిపోయిన కార్యకర్తలు, అదేవిధంగా బి ఆర్ఎస్ పార్టీ సానుభూతిపరులైన బండి లక్ష్మీ నర్సు, బండి ఎల్లయ్య, వేముల రాంబాబు, మంజుల చిరంజీవి,బత్తుల రాంబాబు ( పెద్ద రాయుడు ), కాంగ్రెస్ పార్టీకి చెందిన జన్నారపు లింగయ్య మరియుఇంకా కొంతమంది ఇండ్లపై దౌర్జన్యం చేసి బీభత్సం సృష్టించి, భయభ్రాంతులకు గురి చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ దుండగుల దౌర్జన్యాలను ఆగడాలను సహించలేక రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ అంతేకాకుండా కామేపల్లి మండలంలో ఇంకా కొన్ని వందల కుటుంబాలు రాజీనామా చేయనున్నట్లు, వారంతా పొంగులేటి శీనన్న బాటలో నడవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు రాజీనామా చేసిన వారిలో వార్డు మెంబర్లు తొండల ముత్తయ్య, మొగిలి విజయ, పిఎసిఎస్ డైరెక్టర్ మేకపోతుల మహేష్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు బానోతు నరసింహ నాయక్, గ్రామ పెద్దలు గుంటుపల్లి వెంకట్రావు, గిరిజన నాయకులు ధరావత్ హరిచంద్ర, బండి లక్ష్మినర్సు, పల్లె ఉపేందర్ రావు, చల్ల వెంకన్న, బత్తుల రాంబాబు ( పెద్ద రాయుడు ), జలగం శ్రీను, బానోత్ లచ్చిరాం, తో పాటు 200 మంది యువకులు పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు భూక్య నాగేంద్రబాబు, వార్డ్ మెంబర్ బానోతు లక్ష్మనాయక్, మాజీ సర్పంచ్ ధారావత్ లాలు, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, రాయల నాగ శంకర్,బండి ఎల్లయ్య, మంజుల చిరంజీవి గుగులోత్ సక్కుబాయి, చంద్రు తురకబిక్షం తదితరులు పాల్గొన్నారు

# సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ ఖాయం

(కూసుమంచి -విజయం న్యూస్)

రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అద్భుతమైన విజయం సాధిస్తుందని, సీఎం కేసీఆర్ మరోసారి విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి జోస్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 21 రోజులు కార్యక్రమం సందర్భంగా మూడవ రోజు ఆదివారం సురక్ష దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కూసుమంచి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ తాతామధు సూదన్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఏసీపీ బస్వారెడ్డి, సీఐ జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సురక్ష దినోత్సవ వేడుకల సందర్భంగా నాయుడుపేట సర్కిల్ లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయుడుపేట నుండి కూసుమంచి వరకు పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీస్ వాహన, బైక్ ర్యాలీని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిన సభలో కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ సొసైటీలో పోలీస్ శాఖది ప్రధానమైన రోల్ అని, ప్రతి సామాన్యుడికి మెరుగైన సేవ అందించాల్సిన బాధ్యత పోలీసులపై ఉంటుందన్నారు. పేద వారికి, అభాగ్యులకు సేవ చేసే విషయంలో ఎలాంటి అలసత్వం వహించొద్దని పోలీస్ వారికి సూచిస్తున్నానని తెలిపారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిన్న మండ్రాజుపల్లిలో ఓ రైతు ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ చేయలేదని అడిగిండు. కానీ అదే రైతుకు రెండు లక్షల నలబై వేల రూపాయల రైతుబంధు వచ్చిందని తెలిపారు. ఆయనకు రుణమాఫీ కూడా కచ్చితంగా చేస్తామని హామినిచ్చారు. మేనిఫెస్టోలో లేని ఎన్నో సంక్షేమ పథకాలు ప్రభుత్వం చేసిందని, అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెడితే వాటి గురించి కావాలనే తక్కువగా మాట్లాడుతున్నారని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లాలి. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల విషయాల్లో ప్రజలను చైతన్యవంతం చేయాలని, ప్రజలకు నిత్యం తెలియజేయాలని సూచించారు. కొందరు రూ.10 సహాయం చేస్తే రూ. 1000 ప్రచారం చేసుకుంటారని, మనం రూ.లక్షల్లో సహాయం చేసి కూడా రూ.10 అంత కూడా ప్రచారం చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జడ్పీటీసీలు, సీఐలు, హాజరైయ్యారు.

# పాలేరు కాంగ్రెస్ కంచుకోటే

పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలం, తాళ్లచెరువు గ్రామంలో పీసీసీ సభ్యులు రాయాల నాగేశ్వరరావు తన వ్యవసాయక్షేత్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశంకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మం నగర కమిటీ అధ్యక్షుడు, పీసీసీ సభ్యులు మహ్మద్ జావిద్, మాజీ ఎమ్మెల్సీ, పీసీసీ సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, లీగల్ సెల్ జిల్లా బాధ్యులు, పీసీసీ అధికారప్రతినిధి మద్ది శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం రూరల్, కూసుమంచి మండల పార్టీ అధ్యక్షులు కళ్లేం వెంకట్ రెడ్డి, మట్టె గురవయ్య, కార్పొరేటర్లు మల్లీదు వెంకటేశ్వర్లు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు పీసీసీ సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, మొక్కశేఖర్ గౌడ్, ఎడ్లపల్లి సంతోష్ తదితర నాయకులు హాజరైయ్యారు. తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరగా, వారికి కండువ కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పువ్వాళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని ఆరోపించారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన అనంతరం బీజేపీకి, బీఆర్ఎస్ ప్రభుత్వాలకు బాధ్యతలను అప్పగించేటప్పుడు మిగులు బడ్జెట్ అప్పగిస్తే ఇప్పుడు లక్షల కోట్ల రూపాయల అప్పులు పాలు జేశారని ఆరోపించారు. పైగా ఇన్నేళ్లు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని అంటన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గుండు సూది నుంచి ప్రాజెక్టుల వరకు ప్రజలకు అందజేసిందన్నారు. కాళ్లేశ్వరం కట్టి గొప్పలు చెప్పుకుంటుంటే,దేశ ప్రగతిలో ఎన్నో గొప్పగొప్ప ప్రాజెక్టులు, విమానశ్రాయలు, రైల్వేలైన్లు, జలాశయాలను నిర్మాణం చేసిన కాంగ్రెస్ ఎంత చెప్పుకోవాలని సూచించారు. బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను అధాని, అంబానిలకు అప్పగిస్తే, బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ సంపదను కేసీఆర్ కుటుంబం దొచుకుని దాచుకుంటుందన్నారు.

**పాలేరులో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం: రాయల**

పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు అన్నారు. 2009లో పోటీ చేశానని, 2014లో, 2016లో, 2018లోనూ నేను టిక్కెట్ ఆశించానని, అప్పుడు పార్టీ మరోకరికి అవకాశం ఇచ్చిందన్నారు. 2018లో నాకు టిక్కెట్ దక్కే అవకాశం ఉన్నప్పటికి, కొంత లాభీయింగ్ తో కందాల టిక్కెట్ తెచ్చుకున్నారని అన్నారు. అయినప్పటికి నా శక్తి వంచన లేకుండా కాంగ్రెస్ అభ్యర్ది గెలుపుకు కృషి చేశానని గుర్తు చేశారు. ప్రతి కార్యకర్త తన ధర్మాన్ని నిర్వర్తించి కందాల ను గెలిపించానని తెలిపారు. గెలిచిన ఎమ్మెల్యే 3 నెలలు తిరగకుండానే పార్టీ మారారని, కనీసం మాకు, మా నాయకులు, కార్యకర్తలకు ఒక్క మాట కూడా చెప్పకుండా పార్టీ మారారని అన్నారు. అభివృద్ధి కోసం పార్టీ మారిన ఎమ్మెల్యే ఏ గ్రామంలో ఎంతెంత అభివృద్ధి చేశారో చెప్పాలని ప్రశ్నించారు.

# తెలంగాణ పోలీసింగ్ దేశానికే ఆదర్శం : ఎంపీ నామ

**పోలీస్ సురక్షా దినోత్సవంలో ఎంపీ నామా నాగేశ్వరరావు**

**ఖమ్మం, జూన్ 04(విజయం న్యూస్):** తెలంగాణ పోలీస్ వ్యవస్థ యావత్ దేశంలోనే అత్యంత పటిష్టంగా ఉండడంతో పాటు శాంతి భద్రతలను కాపాడడంలో అగ్రగామిగా ఉందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మంలో నిర్వహించిన సురక్షా దినోత్సవంలో ఎంపీ నామ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ మంత్రి పువ్వాడ అజయకుమార్ తో కలిసి పోలీస్ ర్యాలీలో పాల్గొన్నారు.ఖమ్మం పాత బస్టాండ్ సెంటర్లో ఎంపీ నామ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ పోలీస్ వ్యవస్థ మొత్తాన్ని అత్యాధునికరించారని అన్నారు. తెలంగాణ పునర్ నిర్మాణంలో పోలీసుల పాత్ర కూడా గణనీయంగా ఉందన్నారు. కానిస్టేబుల్ కృష్ణయ్య బలిదానం తెలంగాణ ఉద్యమాన్ని



మరింత స్ఫూర్తితో ముందుకు నడిపించిందన్నారు. మన పోలీసింగ్ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.కేసీఆర్ పోలీసింగ్ ఆధునీకరణతో పాటు ప్రజల విశ్వాసం చూరగొనేలా దిశా నిర్దేశం చేశారని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రజల అవసరాల కనుగుణంగా పోలీస్ వ్యవస్థను సంస్కరించారన్నారు. ప్రజల్లో భరోసాను,ఆత్మ విశ్వాసాన్ని పెంచేలా ఈ 9 ఏళ్లలో పోలీసింగ్ ను సంస్కరించారన్నారు. తెలంగాణ భద్రతా సౌధం కమాండ్ కంట్రోల్ సెంటర్ ను తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిందన్నారు. ఈ సెంటర్ పోలీస్ వ్యవస్థలోనే ఒక సాంకేతిక విప్లవమని చెప్పవచ్చన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏ ప్రాంతాన్నైనా ఇక్కడి నుంచే మానిటరింగ్ చేసేలా రూపు దిద్దుకుందన్నారు. పోలీస్ శాఖలో జవాబుదారితనం పెంచడం ద్వారా మంచి ఫలితాలు సాధించడం జరుగుతుందన్నారు. ఒక వైపు సంక్షేమం, మరో వైపు అభివృద్ధిని రెండు కళ్లుగా చేసుకుని, సుపరిపాలన చేస్తున్న కేసీ ఆర్‌కు రానున్నకాలంలో మరింత అండగా ఉండి, మూడోసారి సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభ ఎంపి వద్దిరాజు రవిచంద్ర, పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్,డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, నగర్ మేయర్ నీరజ, సీపీ విష్ణు వారియర్, కలెక్టర్ గౌతమ్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**లోక్యతండ ఎంపిటిసి బాలాజీ నాయక్**

**(కూసుమంచి-విజయం న్యూస్)**

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని లోక్యతండ ఎంపిటిసి జర్పుల బాలాజీ నాయక్ అన్నారు. ఆదివారం లోక్యతండ, జగ్యల్ తండాలో బడిబాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాల ప్రాధాన్యతను, ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను గురించి వివరించారు .తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం మయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేలా విక్రం రెడ్డి, నేలపట్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోతిలాల్, ఉపాధ్యాయులు గురువారెడ్డి, గోపాల్ రావు, సౌభాగ్యం, అనిత సిఆర్పిలు వడ్లమూడి వెంకటేశ్వర్లు, ఎస్కె జాఫర్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## క్షుద్ర పూజలు చేస్తున్న మహిళపై ఫిర్యాదు

**ములుగు/నూగూరు వెంకటాపురం/జూన్ 4(విజయం న్యూస్):** రాత్రి సమయంలో ఓ మహిళ క్షుద్ర పూజలు చేస్తున్నారంటూ వెంకటాపురం పోలీస్ స్టేషన్ లో గ్యానం సంధ్య ఆదివారం ఫిర్యాదు చేసింది. నగ్నంగా శని, ఆదివారం రాత్రి సమయంలో దీపంతో తిరుగుతూ క్షుద్ర పూజలకు పాల్పడుతుందని, తమ ఇంటి ముందు గడిచిన ఆదివారం రాత్రి పూజ సామాగ్రిని వదిలి, బూతు పురాణంతో కుటుంబ సభ్యులందరినీ భయభ్రాంతులకు గురిచేసిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. క్షుద్ర పూజలతో కుటుంబ సభ్యులను హత మారుస్తాననడంతో పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు.

## నూతన వధూవరులకు ఎంపీ నామ ఆశీర్వాదం

**చిమ్మపూడిలో నామ పర్యటన**

**ఖమ్మం, జూన్ 04(విజయంన్యూస్):** బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదివారం స్థానిక నాయకులతో కలసి రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో పర్యటించి, నూతన జంటలను దీవించారు. నన్నక భాస్కర్ -భద్రమ్మ దంపతుల కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులు అశోక్ - హేమలత లను ఆశీర్వదించారు. తర్వాత అదే గ్రామంలో పోతురాజు లక్ష్మయ్య- విజయ ఇంటికెళ్లి వారి కుమారుడు సురేష్-శిరీషా లను దీవించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, జిల్లా తెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, పార్టీ మండల అధ్యక్షులు వీరునాయక్, కోటిరెడ్డి, లాల్య, గుత్తా రవి, శ్రీను, సత్యనారాయణ, వెంకటరెడ్డి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.





## భగవద్గీత కంఠస్థ పోటీల్లో మంగతాయారుకు గోల్డ్ మెడల్

**ఏన్కూరు. జూన్ 4 (విజయం న్యూస్)**

ఆర్యవైశ్య మహిళా విభాగానికి చెందిన పసుమర్తి మంగతాయారు భగవద్గీత కంఠస్థ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించారు. ఈ మేరకు ఆదివారం మైసూరు శ్రీశ్రీశ్రీ గణపతి సత్యానంద స్వామి ఆశ్రమంలో గణపతి సత్యానంద స్వామి జీ చేతుల మీదుగా ప్రశంస పత్రంతోపాటు అవార్డును అందుకున్నారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్ర స్థాయిలో మే 13,21 ఆన్లైన్లో పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షల్లో భగవద్గీత 18 అధ్యాయాలతో పాటు, 700 శ్లోకాలు అవపోషనం చేశారు. గోల్డ్ మెడల్ సాధించిన మంగతాయారును ఆర్యవైశ్య ప్రముఖులు గుండా బాబు, చిట్టిబాబు, గుండా వెంకన్న, రాయల భద్రం అభినందించారు.

## ముత్యాలమ్మ తల్లి గుడి నిర్మాణానికి మంత్రి పువ్వాడ విరాళం

**50వేల రూపాయల నగదును అందజేసిన పీవీ రవికిరణ్**

**(రఘునాథపాలెం-విజయంన్యూస్)**

రఘునాథపాలెం మండలం లచ్చిరామ్ తండాలో నూతనంగా నిర్మాణమవుతున్న ముత్యాలమ్మ తల్లి గుడి ప్రతిష్టకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విరాళం ప్రకటించారు. ఆ నగదును క్యాంపు కార్యాలయంలో పీవీ చిరుమామిళ్ల రవికిరణ్ గుడి ప్రతిష్ట కమిటీ వారికి అందజేశారు.ఈ సందర్భంగా కమిటీ వారు మంత్రి పువ్వాడకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విగ్రహ ప్రతిష్ఠ కమిటీ నిర్వాహకులు రాంబాబు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## దేశం మొత్తం మీద తెలంగాణ పోలీసులు శెభాష్:ఎంపీ వద్దిరాజు

**ముఖ్యమంత్రి కేసీఆర్ పోలీసు శాఖకు పెద్ద ఎత్తున వాహనాలు, మౌలిక సదుపాయాలు సమకూర్చారు:ఎంపీ రవిచంద్ర**



**(కూసుమంచి-విజయంన్యూస్)**

సురక్షా దినోత్సవం సందర్భంగా కూసుమంచిలో జరిగిన ర్యాలీకి ఎంపీ రవిచంద్ర ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ మధులతో కలిసి అతిథిగా హాజరయ్యారు. దేశం మొత్తం మీద తెలంగాణ పోలీసులు అత్యుత్తమ పనితీరు కనబర్చుతున్నారని,అన్ని వర్గాల ప్రజలతో శెభాష్ అనిపించుకుంటున్నారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రశంసలు కురిపించారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిన వెంటనే పోలీసు శాఖ పనితీరును మరింత పర్చేందుకు గాను పెద్ద సంఖ్యలో వాహనాలు, మౌలిక సదుపాయాలు,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఖమ్మం జిల్లా జీళ్లచెర్వు నుంచి కూసుమంచి మండల కేంద్రం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధులతో కలిసి అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ తిరిగి ఘన విజయం సాధించి ప్రభుత్వం ఏర్పడడం,రాష్ట్రం మరింత గొప్పగా అభివృద్ధి చెందడం ఖాయమని ఎంపీ వద్దిరాజు వివరించారు.ఈ ర్యాలీలో ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, స్థానికులు జాతీయ జెండాలు చేబూని పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.